పెదబొండపల్లి 4వ అంగన్వాడీ కేంద్రాన్ని సూపర్వైజర్ భవానీ సందర్శన

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని పెదబొండపల్లి గ్రామంలో 4వ అంగన్వాడి కేంద్రాన్ని శనివారంనాడు పెదబొండపల్లి సెక్టార్ సూపర్వైజర్ వంగపండు భవానీ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలకు కుళ్ళిన గుడ్లు.... కుళ్ళిన గుడ్లు తిన్నాంతమాత్రాన ప్రాణాలు పోతాయా.. సహజమే అంటున్న కార్యకర్త... సూపర్వైజర్ల పర్యవేక్షణ ఎక్కడఅన్న అంశాలపై ఆమె పరిశీలించి ఆరా తీశారు. గ్రామంలోని సవరపు దేవి అనే మహిళకు ఇచ్చిన గ్రుడ్డు కరిగిపోవడంతో ఆమె ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని, ఆమెకు తిరిగి గుడ్లు ఇవ్వడం జరిగిందని సూపర్వైజర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు కుళ్ళిన గ్రుడ్లు సరపరా చేయడంలేదని ఆమె తెలిపారు. కుళ్ళిన గ్రుడ్లు తిన్నంతమాత్రాన ప్రాణాలు పోతాయా అని కార్యకర్త అనలేదని లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో సూపర్వైజర్లు నిరంతర పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పర్యవేక్షణ చేయడంతో పాటు జిల్లా,మండల సమావేశాలకు కూడా హాజరు కావడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రా లలో పిల్లలకు బాలింతలకు గర్భిణీలకు ప్రభుత్వం అందజేసే నిత్యవసర సరుకులను పరిశీలిస్తే సకాలంలో అందజేయడం జరుగుతుందని, వాటిలో నాణ్యత పరిశీలన చేస్తున్నామని, అంగన్వాడీ కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు గ్రుడ్లు సరపరా చేస్తున్న గుత్తేదారునితో కూడా మాట్లాడి మంచి గుడ్లు సరఫరా చేయాలని కోరినట్లు తెలిపారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రంపై గ్రామపెద్దలు, తల్లులు సంతృప్తి వ్యక్తంచేసినట్లు ఆమె తెలిపారు.

ఎమ్మెల్యే గారూ..... మా హామీ మర్చిపోయారా...

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: గడచిన ఎన్నికల ముందు పట్టణంలోని జగన్నాధపురం ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధి చెందిన పాత్రుని కోనేరు ను అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజలకు అప్పగిస్తానని జగన్నాధపురం ప్రాంత ప్రజలకు ఎర్ర కంచమ్మ సాక్షిగా ఇచ్చిన హామీని ఎమ్మెల్యే గారు మర్చిపోయారా అంటూ ఆ ప్రాంత ప్రజలు గుర్తుచేస్తున్నారు.ఈ సందర్భంగా పాత్రుని కోనేరు వంశీయులు జగన్నాథ ప్రసాద్ రాయగురు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఈ కోనేరును అభివృద్ధి చేస్తానని ప్రజల మధ్య జరిగిన సమావేశంలో వాగ్దానం చేశారని,ఇంతవరకు ఈ కోనేరు అభివృద్ధిపై కనీసం ప్రస్తావన చేయకపోవడం చాలా బాధాకరమన్నారు.గత ప్రభుత్వంలోని పాలకులు ఓట్ల కోసం ఈ కోనేరు గట్టుపై ధనికులకు,ఉద్యోగులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చారని ఆ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావటం జరిగిందన్నారు.సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణం గల కోనేరును మా పూర్వీకులు ప్రజల కోసం నిర్మించారని అది నేడు అన్యాక్రాంతం అయిపోతుందని ఈ కోనేరుపై మాకు ఎటువంటి దన ఆశ లేదని, ఈ కోనేరు ప్రాంతంలో గల అనధికార కట్టడాలను తొలగించి ఆహ్లాదకరమైన పార్కును ఏర్పాటు చేసి ప్రజలకు అందించేందుకు నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా మీరు దృష్టి పెట్టాలన్నదే మా కుటుంబీకుల,జగన్నాధపురం ప్రాంత ప్రజల కోరిక అన్నారు.కావున పాత్రుని కోనేరు అభివృద్ధిపై స్థానిక శాసనసభ్యులు అధికారులతో ప్రస్తావించి అభివృద్ధి చేసి హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

దైనంధిక జీవితంలో శుభ్రతే ప్రదానం : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : దైనంధిక జీవితంలో శుభ్రతే ప్రదానమని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్రా- స్వర్ణంధ్రా కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ నెలా మూడవ శనివారం స్వచ్ఛాంధ్రా-స్వర్ణంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. పరిశుభ్రతతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరు స్వచ్ఛాంధ్రా - స్వర్ణంధ్రా సంకల్పంలో భాగస్వామి కావాలని సూచించారు. జిల్లాలో శానిటేషన్, వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు. భోజనంకు ముందు తరవాత చేతులు శుభ్రపరచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈసందర్భంగా వైద్య విద్యార్థినులు స్వచ్ఛాంధ్రా- స్వర్ణంధ్రా కార్యక్రమంపై వేసిన డ్రాయింగ్‌ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధర్మచంద్రారెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు, సహాయ వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఎం. వినోద్ కుమార్, జిల్లా మలేరియా అధికారి డా.టి.జగన్మోహన్‌రావు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎం. శ్యామల, జిల్లా విద్యాశాఖాధికారి రాజ్‌కుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి చిన్నారావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీరామ్మూర్తి, రెవిన్యూ సిబ్బంది, వైద్య కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి వనరుల కేంద్రానికి ప్రభుత్వ విప్ భూమి పూజ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మిపురం : పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ప్రతిభ భారతి కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎదురుగా మండల స్థాయి వనరుల కేంద్ర నూతన భవన నిర్మాణానికి శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ & కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. నూతన ఎంఆర్సి భవన నిర్మాణం తొందరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్, భీముడు, ఏఎంసీ చైర్ పర్సన్ కద్రక కళావతి, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, తహసిల్దార్ శేఖర్, నాయకులు ప్రసాద్, రామారావు, దామోదర్, రాజు, శరత్, రాజేష్, అప్పలస్వామి, బాలు, మండల విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ భార్గవి

విశాలాంధ్ర-సీతంపేట : ఐటీడీఏ పరిధిలో గల గిరిజన సంక్షేమ విద్యార్థులు జన జాతీయ దివాస్ బిర్లా ముండ 150వ జయంతి కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రస్థాయి క్రీడలు వాలీబాల్, మరియు ఆర్చరీ క్రీడల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం గెలుచుకున్న విద్యార్థులను విశాఖపట్నం ఏ వన్ గ్రాండ్ హోటల్ లో గెలుపొందిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ భార్గవి ప్రశంస పత్రాలును అందించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్వప్నిల్ జగన్నాథ్, ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ ఇంచార్జ్ జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో జాయిన్ అవుతా...

విశాలాంధ్ర వార్తకు స్పందించిన కమిషనర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఇటీవల జరిగిన పదోన్నతి బదిలీల్లో భాగంగా గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ లో శానిటరీ సూపర్వైజర్ గా పనిచేస్తున్న కె. కిషోర్ కుమార్ ను గ్రేడ్ 3 మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ పార్వతీపురం మున్సిపాలిటీకి సిడిఎంఏ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ ఉత్తర్వులు వెలువడి దాదాపు పది రోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ ఆయన విధుల్లోకి చేరకపోవడంతో అసలు ఈయన విధుల్లో చేరుతారా లేదా అన్న అనుమానం స్థానిక మున్సిపల్ కార్యాలయ సిబ్బందిలో అనుమానం నెలకొంది.ఈ తరుణంలో విశాలాంధ్ర దినపత్రికలో శనివారం ప్రచురితమైన 'మెడికల్ లీవ్‌పై మున్సిపల్ కమిషనర్" అన్న వార్తకు కమిషనర్ కిషోర్ కుమార్ స్పందిస్తూ నేను రాజాం మున్సిపల్ కమిషనర్ గా కోరుకోవడం వాస్తవమని అవకాశం లేని కారణంగా తప్పనిసరి పరిస్థితుల్లో సిడిఎమ్ఏ ఆదేశాలనుసారం పార్వతీపురం కమిషనర్‌గా జాయిన్ అవ్వాల్సి ఉందని రానున్న వారంలో పార్వతీపురం మున్సిపల్ కమిషనర్‌గా విధుల్లో చేరటం జరుగుతుందన్నారు.

పిలిచి అవమానించారు..!

గిరిజన సంఘాల నాయకులు ఆరోపణ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఐటిడిఎ ఆధ్వర్యంలో శనివారం జన జాతీయ గౌరవ దివస్ బీర్సా ముండా 151వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రెండు రోజులు ముందుగానే జిల్లాలో ఉన్న అన్ని గిరిజన సంఘాలకు ప్రత్యేకంగా ఆహ్వానించిన ఐటిడిఎ అధికారులు తీరా కార్యక్రమానికి వెళ్ళాక కనీసం కూర్చోడానికి కుర్చీ వేయకుండా అవమానం చేశారని గిరిజన సంఘాల నాయకులు ఆరిక చంద్రశేఖర్, ఇంటికొప్పుల రామకృష్ణ ఆరోపించారు. దీనితో కొద్దిసేపు క్రిందనే కూర్చొని కార్యక్రమాన్ని తిలకించి అక్కడ నుండి వెనుతిరిగినట్లు గిరిజన సంఘాల నాయకులు తెలిపారు.

మద్యం, మత్తు పదార్థాలపై అవగాహన

విశాలాంధ్ర-సీతానగరం : ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ ఆదేశాల మేరకు సీతానగరం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న స్థానిక జడ్పీహెచ్ హైస్కూల్ విద్యార్థులకు మద్యం, మత్తు పదార్థాలు వినియోగం వల్ల జరిగే అనర్థాలు గురించి అవగాహన కల్పించడం జరిగినదని సిఐ డి.పద్మావతి తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇల్లా ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు,ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి కోటసీతారాంపురం, పూనుబుచ్చింపేట, గాదెల వలస, జానుమల్లువలసలో అక్రమ మద్యంకు సంబంధించి దాడులు నిర్వహించడమైనదని తెలిపారు.

ఐటిడిఏలో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏలో జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో ధర్తీ అభ భగవాన్ బిర్సముండా 150వ జయంతోత్సవాలను సీతంపేట ఐటిడిఎలో ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గిరిజన జాతికి బిర్సా ముండా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకాకుళం అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పృథ్వీ రాజ్ కుమార్ మాట్లాడుతూ బిర్సా ముండా గిరిజన జాతికి సంబంధించిన అనేక హక్కులపై పోరాడారు. వాటిలో ముఖ్యంగా భూ సమస్యలకు సంబంధించిన హక్కులపై ప్రత్యేకంగా పోరాడారని అటువంటి బిర్సా ముండాను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మైదాన ప్రాంతాల విద్యార్థులతో పోల్చుకుంటే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక స్కిల్స్ ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని అన్నారు. ఐటీడీఏ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు ఐటిడిఏ కల్పిస్తుందని వాటిని వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పడాల భూదేవి మాట్లాడుతూ బిర్సా ముండా 150వ జయంతిని నిర్వహించుకోవడం గొప్ప విషయమని అన్నారు. గిరిజన హక్కులను కాపాడడంలో బిర్సా ముండా విశేష కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భాగంగా సీతంపేట ఐటిఐ కళాశాల నుండి ఐటీడీఏ ప్రాంగణం వరకు జన జాతీయ గౌరవ దివస్ యొక్క కార్నివాల్ ర్యాలీని విద్యార్థులచే నిర్వహించారు. అనంతరం భాగంగా ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటారు. తర్వాత ఐటిడిఏ మీటింగ్ హాల్లో గిరిజన స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క లైవ్ షో ప్రసంగాన్ని ఎల్ఈడీ తెరపై ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమానికి సుమారు 600 మంది విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో ఎస్.వి.గణేష్, ఏవో వి.సునీల్ డిప్యూటీ డిఈవో రామ్మోహనరావు, సీఎంవో చిరంజీవులు, స్థానిక ప్రజాప్రతినిధులు తోట మొఖలింగం, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : పరిశుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యమని మండల ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఆయా శాఖ అధికారులు విద్యార్థులతో పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించి అరకు పాడేరు ప్రధాన రహదారి మూడు రోడ్ల కూడలి వద్ద స్వచ్ఛ్ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతతో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం తో పాటు అన్ని గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని తద్వారా ప్రజలు అందరూ మంచి ఆరోగ్యంగా కలిగి ఉండాలని ప్రభుత్వం అవగాహన కల్పిస్తుంది అన్నారు. పాడైన ఎలక్ట్రానిక్ ,ప్లాస్టిక్ వ్యర్ధాలను ఉంచకూడదని చెప్పారు. గ్రామంలో ఉన్న ప్రతి వీధిలో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రంగా ఉంచినట్లయితే గ్రామస్తులు అంత పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వన్, ఎంఈఓ 2, ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీకే వీధి : మండలంలో మొండిగడ్డ పంచాయతీ కేంద్రంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మాతే కామరాజు, పంచాయతీ సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ర్యాలీ నిర్వహించడం జరిగింది. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధి గ్రామంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ ప్రోత్సహించేడం, ఘన వ్యర్థాల నిర్వహణ మెరుగుపరచడం వ్యక్తిగత పరిశుభ్రతను పెంచడం, పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మొండిగడ్డ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మాతే కామరాజు, సచివాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సమస్యలపై కలెక్టర్‌తో చర్చిస్తా

అరకులోయ శాసనసభ్యులు రేగం మత్యలింగం

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలో గురుకుల ఆశ్రమ పాఠశాల సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో చర్చించి పరిష్కరిస్తానని అరకులోయ శాసనసభ్యులు రేగం మత్యలింగం హామీ ఇచ్చారు. శనివారం నాడు గుమ్మకోట పంచాయతీలో పలు గ్రామాలు సందర్శించారు. గుమ్మ కోట సర్పంచ్ పాగి అప్పారావు అధ్యక్షతన భీమవరం గ్రామంలో మండల పరిషత్ నిధులతో నిర్మిస్తున్న కాలువకు శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం భీమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందుతుందా లేదా అడిగే తెలుసుకున్నారు. అనంతరం గుమ్మకోట గ్రామ సచివాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. అలాగే గుమ్మకోట గురుకుల ఆశ్రమ పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు అందించే మెనూ ప్రకారం అందుతుందా లేదా అని వంటగది ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ఇక్కడ ఉన్న సమస్యలు పై ఆరా తీశారు. దీనిపై ప్రిన్సిపల్ శ్రీనివాసరావు గుమ్మకోట ఆశ్రమ పాఠశాలకు ముఖ్యంగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని, మారుమూల గ్రామం అయినందున ఉపాధ్యాయులకు వసతి సౌకర్యం కల్పించాలని, విద్యుత్తు త్రీఫేస్ సరఫరా చేయాలని, కోరారు. 500 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలకు తప్పనిసరిగా ఇవి సమకూర్చాలని శాసనసభ్యులను కోరారు. అదేవిధంగా గుమ్మకోటకి నడిచే ఆర్టీసీ బస్సు ఉద్యోగులకు అనుకూలమైన సమయంలో నడపాలని కోరారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో చర్చిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నీలవేణి, మండల వైకాపా అధ్యక్షులు కొర్ర సూర్యనారాయణ, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

గిరి మ్యూజియానికి పోటెత్తిన పర్యాటకలు

విశాలాంధ్ర-అరకులోయ : ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆంధ్ర ఊటీ అరకులోయ పట్టణంలో ప్రసిద్ధి సందర్శన ప్రాంతంగా విరాజిల్లుతున్న గిరిజన సాంస్కృతిక మ్యూజియానికి శనివారం పర్యాటకులు పోటెత్తారు. కార్తీక మాసం ముగింపుకు రావడంతో పర్యాటకులు, కుటుంబాల సమేతంగా అరకులోయ సందర్శనకు తరలివచ్చారు.ఈనెల 30వ తేదీతో కార్తిక మాసం ముగుస్తుండడం వలన పర్యాటకులు ఊహించని రీతిలో శనివారం ఆంధ్ర ఊటీకు సందర్శకులు తండోపతండాలుగా తరలివచ్చారు. దీంతో అరకు ప్రధాన రహదారిలో ఉన్న గిరిజన సాంస్కృతిక మ్యూజియం పర్యాటకుల తాకిడితో కిటకిట లాడింది. ఎంతగా రద్దీ ఉందంటే మ్యూజియం లోపలికి పర్యాటకులు ప్రవేశించడానికి అర గంటకు పైగా క్యూలైన్లో ఉండవలసిన పరిస్థితిలు నెలకొన్నాయి. పర్యాటకుల రద్దీని అదుపు చేస్తూనే నిర్వాహకులు వారిని క్యూ లైన్లో నిలబెడుతూ ఎటువంటి గంధరగోళానికి తావు లేకుండా వారంతా మ్యూజియంను ప్రశాంతంగా సందర్శించుకునేలా నిర్వాహకులు చర్యలు చేపట్టారు.దీంతో పర్యాటకులు సంతృప్తికి గురి అవుతూ నిర్వాహకుల పనితీరుపై అభినందనలు తెలియజేశారు.

ఒడిస్సా సీఎం మోహన్ చరణ్ మాఝీ పర్యటనకు సర్వం సిద్ధం

- నేడు ఒడిశా ముఖ్యమంత్రి పాడేరు రాక   - భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం

విశాలాంధ్ర - పాడేరు : ఈనెల 16 (ఆదివారం) నేడు ఒడిస్సా ముఖ్యమంత్రి మోహాన్ చరణ్ మాఝీ అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కేంద్రంలో భిర్సా ముండా విగ్రహావిష్కరణ నేపథ్యంలో వస్తున్న నేపథ్యంలో అధికార్లు సర్వం సిద్ధం చేశారు. బిర్సా ముండా విగ్రహావిష్కరణ అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగు బహిరంగ సభ ప్రాంగణం లో గ్యాలరీలు, స్టేజి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పుడికే పోలీస్ శాఖ వారు శాంతి భద్రతా ఏర్పాట్లు పకట్టుదిట్టం చేశారు. పాడేరు పట్టణమంతా సాయుధ పోలీస్ బలగాలతో మోహరించి పట్టణాన్ని పోలీస్ అధీనంలో తీసుకొని చుట్టు పక్కల మండలాల నుండి పాడేరు వస్తున్న వాహనాలను. మెడికల్ కాలేజీలో ఒక చెక్ పోస్ట్ పెట్టీ, గొందురులో ఒక చెక్ పోస్ట్ పెట్టీ, సాయి బాబా గుడి సమీపంలో ఒక చెక్ పోస్ట్ పెట్టీ వాహనాలను క్షుణ్ణంగా తనకి చేసి విడిచి పెట్టుతు న్నారు. అలగే అనుమానితులను అదుపులో తీసుకొని విచారించి విడిచి పెట్టుతున్నారు . ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గస్తీ ముమ్మరం చేశారు. ఒడిశా ముఖ్యమంత్రి రాకతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకొన్నారు. ఒడిశా ముఖ్యమంత్రి రాకతో పాడేరు పట్టణమంతా కోలాహలంగా మారిందని చెప్పుకోవడానికి సందేహమే లేదు.

ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-అరకులోయ : ఆదివాసి హక్కుల పోరాట యోధుడు బిర్సా ముండా 150 జయంతి వేడుకలను శనివారం అరకులోయ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి అరకులోయ ఎంపీడీవో లవ రాజు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో లవ రాజు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి సమరయోధుడు బిర్సా ముండా అన్నారు.వైసిపి నాయకుడు,ఉమ్మడి విశాఖ జిల్లా ఎస్టి సెల్ మాజీ అధ్యక్షుడు కమిడి అశోక్ మాట్లాడుతూ బిర్సా ముండా ఉద్యమస్ఫూర్తిని తీసుకొని ఆదివాసి చట్టాలు, హక్కులు, ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నరసింహమూర్తి, పూర్ణచందర్, బస్కి పంచాయతీ సర్పంచ్ పాడి రమేష్, పరిపాలన అధికారి ఉదయ భాస్కర్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లరాయి క్వారీ తనిఖీ

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలోని సింగర్బ పంచాయతీ జి. నిట్టాపుట్టులో నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీని మైనింగ్ ఏడీ ఆనంద్ తనిఖీ చేశారు. నల్లరాయి క్వారీ తవ్వకాలు జరుపుతున్న ప్రదేశాన్ని పరిశీలించారు. రాయి తవ్వకాలకు అనుమతి ఇచ్చిన ప్రదేశాన్ని, ఉల్లంఘనలకి ఏమైనా పాల్పడ్డారా అనే అంశాలు విచారించారు. ప్రభుత్వం నిర్దేశించిన భూమి పరిధిలోనే తవ్వకాలు జరపాలని క్వారీ యజమానులకు సూచించారు. అనుమతి లేని చోట తవ్వకాలు చేయరాదని, నిబంధనలకి విరుద్ధంగా తవ్వకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్వారీ ప్రదేశాన్ని నిశితంగా పరిశీలించిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేస్తూ, నల్లరాయి క్వారీ నిర్వహణ సక్రమంగానే ఉందని ఆయన చెప్పారు.

బిర్సా ముండా విగ్రహానికి ఘన నివాళులు

సిపిఐ అల్లూరి జిల్లా సమితి

విశాలాంధ్ర-పాడేరు : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిలా పాడేరు ఐటీడీఏలో ఉన్నటువంటి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జల్లి రాజుబాబు పాల్గొని మాట్లాడుతూ బిర్సా ముండా 1875 నవంబర్ 15న జార్ఖండ్ లోని ఖుంతీ జిల్లా, ఉలిహాతు గ్రామంలో జన్మించాడని, ఆయన చిన్నతనంలోనే అప్పటి ప్రజాఉద్యమాలకు ఆకర్షతులై బ్రిటీష్ నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా జరుగుతున్న పోరాటాలలో పాల్గొనేవాడన్నారు.19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝార?ండ్ ఆటవిక ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని, 1897 నాటికీ అయనకు 22 ఏళ్ల వయసు. ఆ వయస్సులోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారని,1894 అక్టోబరు 1న బిర్సా ముండా అక్కడి ముండాలందరినీ సమీకరించి బ్రిటిష్ వారి నుండి పన్ను మాఫీ కోసం ఒక ఉద్యమాన్ని ప్రారంభించాడని అన్నారు. 1895లో ఆయన్ని అరెస్టు చేసారని హజారీబాగ్ సెంట్రల్ జైలులో రెండు సంవత్సరాల జైలు శిక్ష బ్రిటీష్ ప్రభుత్వం విధించిందని అన్నారు. 1897, 1900 మధ్య కాలంలో ముండాలు, బ్రిటీష్ సైనికుల మధ్య యుద్ధాలు జరిగాయని 1897 ఆగస్టు నెల లో బిర్సా అలాగే అతని నాలుగు వందల మంది సైనికులు కలసి సాంప్రదాయా ఆయుదాలైన బాణాలు, విల్లులను ధరించి ఖుంటి పోలీస్ స్టేషన్‌పై దాడి చేశారని అన్నారు. 1898 లో ముండాలు టాంగా నది ఒడ్డున బ్రిటీష్ దళాలతో ఘర్షణ పడ్డారని దీనిలో బ్రిటీష్ సైన్యం మొదట ఓడిపోయిందని అన్నారు. చక్రధర్‌పూర్‌లోని జామ్‌కోపాయ్ అడవి ప్రాంతం లో 1900 ఫిబ్రవరి 3న బిర్సా ముండా ను బ్రిటీష్ ప్రభుత్వం అరెస్టు చేసిందని అన్నారు. బ్రిటిష్ వారి విషప్రయోగం ద్వారా 1900 జూన్ 9నబిర్సా తుది శ్వాస విడిచాడని అన్నారు.తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడని అన్నారు.ఆయనకు గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఆయన చిత్రపటం ఏర్పాటుచేయటం జరిగిందని అన్నారు. ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక గిరిజన నాయకుడు బిర్సా ముండా అని కొనియాడారు. కనుక ఆయన పోరాట స్ఫూర్తితో ఆదివాసి హక్కుల సాధన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలు నిర్వహిస్తుందని, ఈ ప్రాంతంలో ఆదివాసుల భూములకి రక్షణగా నిలిచే 1/70చట్టాన్ని పరిరక్షించుకోవడంలో పోరాటాలు నిర్వహిస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అల్లూరి జిల్లాలో నిర్మించాలనుకుంటున్నా హైడ్రో పవర్ ప్రాజెక్టులను అడ్డుకుంటామని పవర్ ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అమర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంతల కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు సిదారి జగదీష్ వంతల సంతోష్ పాంగి ఏషాక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెండవరోజు గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-గంగవరం : గంగవరం గ్రంథాలయ వారోత్సవాలు రెండువ రోజు లో భాగంగా, పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠకులు మరియు ముఖ్యఅతిథిగా జడ్పీహెచ్. స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్. సత్యమూర్తి, విద్యార్థిని, విద్యార్థులు, పెద్దలు హాజరయ్యారు. లైబ్రరీలో వివిధ పుస్తకాలను పరిచయం చేస్తూ, గ్రంథాలయ అధికారిని బి.గంగాభవాని విద్యార్థులకు సహకరించారు. విద్యార్థులు పుస్తకాలను చదివిన తర్వాత వారికి బిస్కెట్స్, అతిథులకు స్నాక్స్ అందించి, కార్యక్రమాన్ని ముగించారు.

హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ పిఎస్‌పిను వ్యతిరేకిస్తూ సభ, కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలోదుగ్గేరులో సంత బయలు వద్ద ఉన్న మార్కెట్ షడ్ వద్ద సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు దుగ్గేరు, మూల వలస, మెండంగి, కొంజుపాక, ఎర్ర సామంతవలస, ఎర్ర మట్టి వలస, ఊటగెడ్డ, బొడ్డు సామంతవలస, కే. పెద్దవలస, మార్కొండ పుట్టి, శీబిల్లీ, ఇటుక వలస, బెలగండ గ్రామాల నుంచి ముఖ్యులు పాల్గొన్నారు. ఈ ముఖ్యులతో గిరిజన నాయకులు రాయల సుందర్రావు కన్వీనర్ గా పీడిక అసిరి, ఊయక ముత్యాలు, మర్రి చెంచు కో కన్వీనర్లుగా మొత్తం 32 మందితో దుగ్గేరు పంపుడు హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ఏర్పడింది ఈ ప్రాంత గిరిజనులకు, రైతులకు, నష్టం కలిగించే దుగ్గేరు పంపుడు హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 84 ను రద్దు చేయాలని, ఈ ప్రాంతంలో సురాపాడు మినీ రిజర్వాయర్ ను పూర్తి చేసి రైతులకు మీరందివ్వాలని ఈ సభ తీర్మానించిందఈ సభకు ముఖ్యవక్తగా హాజరైనటువంటి రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 2 వేల మెగావాట్ల పంపుడు హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి దాదాపుగా 1000 ఎకరాల నుంచి 1500 ఎకరాల వరకు భూమి అవసరమని దీని ద్వారా అనేక గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుందని అన్నారు. మన ప్రాంతంలోనే కాకుండా అల్లూరి సీతారామరాజు జిల్లా, కురుకుటి ఏరియాలలో కూడా ఇటువంటి పవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా జనాలు పోరాడుతున్నారని వారిపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్న వెనక్కి తగ్గకుండా జీవన పోరాటం సాగిస్తున్నారని మనం కూడా అదే స్ఫూర్తితో ఐకమత్యంగా ఉండి పోరాడినప్పుడే ప్రభుత్వాలు వెనక్కి తగ్గుతాయని మన ప్రాంతాన్ని మనం కాపాడుకోగలుగుతామని అన్నారు. పంపుడ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ రాయల సుందర్‌రావు మాట్లాడుతూ మన ప్రాంతంలో ఈ ప్రాజెక్టు రావడం వలన ఇక్కడ ఉండే గిరిజనులకు, గిరిజనేతర రైతులకు, పర్యావరణానికి చాలా నష్టం చేకూరుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు వలన అనేక గిరిజన గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుందని అనేక తరాలుగా జీవనం సాగిస్తున్న గిరిజనులు భూములు కోల్పోతారని అన్నారు. కొన్ని ప్రైవేట్ కంపెనీల లాభాల కోసం ఇంతమంది గిరిజనుల జీవనాధారమైన అడవిని భూమిని నాశనం చేయడం ప్రభుత్వాలకు తగదని అన్నారు. ఈ కంపెనీ రావడం వలన ఉద్యోగాలు వస్తాయని భ్రమలు కల్పిస్తున్నారని. ప్రైవేట్ కంపెనీ ద్వారా వచ్చే ఉద్యోగాలు శాశ్వతమైనవి కావని పైగా ఈ కంపెనీ ద్వారా వచ్చే ఉద్యోగాలు చాలా తక్కువ మాత్రమే ఉంటాయని ఇంటికి ఒక ఉద్యోగం కూడా రాదని అన్నారు. గిరిజనుల ఆవాసాలను, భూములను, ప్రకృతి వనరులను కొన్ని కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం అమ్మేస్తున్న ఈ ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని, దుగ్గేరు పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ రాకుండా అందరం ఒకటై పోరాడాలని పిలుపునిచ్చారు.

రహస్యంగా పి.ఎం. ఆవాస్ యోజన సర్వే

- తెలుగుదేశం కార్యకర్తలు చెప్పిన ఇళ్లకే ఫోటోలు తీసిన హౌసింగ్ అధికారులు

- ఇల్లు కట్టుకుంటాం అన్న అందరికీ సర్వే చేయాలి - సీపీఎం డిమాండ్

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో తూరుమామిడి లో 14 వ తేదీ శుక్రవారం మక్కువ మండలం తూరుమామిడి లో హౌసింగ్ అధికారులు చేసిన పిఎం ఆవాస్ యోజన సర్వే రహస్యంగా చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు చేప్పారు ఈ సందర్భంగా గంగు నాయుడు తూరుమామిడి లో ప్రజల తో కలసి మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ అధికారులు చేసిన పి ఎం ఆవాస్ యోజన సర్వే రహస్యంగా చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చెప్పిన వారికే సర్వే చేశారని, స్థానిక,తెలుగుదేశం కార్యకర్తలు ను పక్కను పెట్టుకొని సర్వే చేశారని ఇల్ల లబ్ధిదారులకు ఫోటోలు తీశారని అన్నారు మక్కువ మండలం హౌసింగ్ అధికారులు తెలుగుదేశం పార్టీకి తాబేదార్లా? అధికారులా? అని మండిపడ్డారు గతం లో కూడా జగనన్న కాలనీ, అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటించకుండా స్థానిక సర్పంచ్ కు 6 లక్షల రూపాయిలు బిల్లులు చేశారని , లోకాయుక్త లో కేసు వుంటుండగా జగనన్న కాలనీ అభివృద్ధి పనుల్లో పలు అక్రమాలు చేశారని అన్నారు మక్కువ మండలం సర్వసభ్య సమావేశంలో పి ఎం ఆవాస్ యోజన పథకం ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తామని చెప్పిన హౌసింగ్ అధికారులు రహస్యంగా వచ్చి సర్వే చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు ఇందులో ఏ మతలబ్ వుందో చెప్పాలి అన్నారు లబ్ధిదారులు మేము ఇల్లు కట్టుకుంటాము సర్వే చేయండని అడిగితే తెలుగుదేశం కార్యకర్తలు ను అడగండని స్వయంగా హౌసింగ్ ఏ ఈ గారే చెబుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు ఒక్క తూ రు మామిడి లోనే తెలుగుదేశం కార్యకర్తలు చెప్పినట్లు సర్వే చేస్తున్నారా లేక మక్కువ మండలం అంతా ఇలాగే సర్వే చేస్తారా అని ప్రశ్నించారు ,ఇప్పటికైనా హౌసింగ్ అధికారులు మక్కువ మండలం లో లబ్ధిదారులు అందరినీ పార్టీలు కు అతీతంగా పి ఏం ఆవాస్ యోజన సర్వే చేయాలనీ , లబ్ధిదారులను గుర్తించాలని లేక పోతే సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని , ప్రజలును కదిలించి మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఆ రోడ్డు వేస్తే ప్రజలకు ప్రయోజనాలెన్నో..?

విశాలాంధ్ర-దేవీపట్నం : ఏటా గిరిజనులకు, గిరిజనాభివృద్ధికి కోట్లు కోట్లు వెచ్చిస్తున్నా గిరిజన అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడ నే ఉంటుంది. మారుమూల ప్రాంతాల్లో అయితే అనేక ఒడుదిడుకులు ఇబ్బందులు ఉన్నాయి. గోకవరం మండలానికి చెరువునా ఉన్న ఈ రోడ్డు సంగతి ఏంటి. అన్నాం అంటారు కదండీ గిరిజనాభివృద్ధి కి నిర్దేశించిన సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ పేరుతో సమాంతర ప్రభుత్వమే నడుస్తుంది. ఇద్దరు ఐ ఏ ఎస్ అధికారులు పెద్ద వ్యవస్థ వీరికి వరంగా ఉంటుంది. ఏదైనా మంచి అధికారి వచ్చి వీళ్ళను వీళ్ళ బ్రతుకులును సమూలంగా మార్చేద్దాం అనుకునే సరికి వచ్చిన అధికారికి బదిలీ అయిపోద్ది. వారి సమస్య సమస్యగానే మిగిలి పోతుంది. వచ్చే అందరి అధికారుల తంతు ఇంతే. గోకవరం-రంపచోడవరం ప్రధాన రహదారి మార్గం ను నర్సాపురం వద్ద కలిపే కన్నారం రోడ్డు అదే కోవకు చెందింది. ఈ రహదారి ముసునుగుంట మొదలు నర్సాపురం వరకు అనేక గ్రామాలు తగులుతాయి. చోడవరం వెళ్లే వాళ్లకు సుమారు 50కిలోమీటర్లు తగ్గి అనతికాలంలోనే ఇటు ప్రయాణం వ్యయం తగ్గి తక్కువ సమయంలో రంపచోడవరం వెళ్లొచ్చు. ఈ విషయం ఐటిడి ఏ లో పనిచేసే ప్రతిఒక్కరికి తెలుసు అయినా పట్టించుకోరు పట్టించుకోంటే సమస్యలు తీరుపోతాయి కదా. ఇందుకూరు పేట మొదలు అనేక గ్రామాలు కు ఇది దగ్గర అయినా అధికారులకు చీమ కుట్టదు. ఈ రోడ్డు ప్రతి సంవత్సరం ఏదో చోట రోడ్డు వేస్తారు. అది పూర్తి కాదు దానిమీద అజమాయిషీ చేసే అధికారి కూడా కన్పించరూ. ఇదే రహదారిలో రెండు మూడు ప్రధాన వాగులు ఉన్నాయి. వాటికి వంతెన నిర్మాణం లేదు. అడ్డదారి అని వెళ్తే వానొస్తే అంతేసంగతులు. ఇదే రహదారిలో రెండు ఆశ్రమ స్కూల్లు ఉన్నాయి. ఈ తనిఖీకి వెళ్ళానన్న ఇలాగే రావాలి. అయినా అధికారులకు పట్టదు. రెండు మండలాలు ను కలిపే ఈ రహదారి పూర్తి అయితే గిరిజనులకు ఎంతో మేలు జరుగుతుంది. గత సంవత్సరం రెండు గ్రామాలను కలిపే బిటి రోడ్డు ఒకటి ఈ రోడ్డులో ప్రారంభించారు. అది నేటికీ పూర్తి కాలేదు ఆ కాంట్రాక్టర్ అడ్రసే లేదంటే నమ్మండి. మెటల్ ఎక్కడ వేసింది అక్కడనే ఉంది. ఇదేళ్లకోసారి మారే ప్రభుత్వాలు కూడా వీళ్ళ బ్రతుకులను ఏ మాత్రం మార్చలేక పోతున్నాయి. ఈ సంవత్సరం జరుగుతుంది వచ్చే సంవత్సరం జరుగుతుందని ఎదురుచూడడం తప్ప ఇప్పటికైనా అధికారులు ఈ రోడ్డుపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

అపోహలను వీడి చికిత్స పొందాలని జిల్లా కలెక్టర్ పిలుపు

విశాలాంధ్ర-బెలగాం : కుష్టు వ్యాధి నిర్మూలనకు విశేష కృషి చేయాలని, అపోహలు వదిలి చికిత్స పొందాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17 నుండి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమాలు నిర్వహించాలని, కుష్టు వ్యాధిపై విద్యార్థులు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని వైద్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కుష్టు వ్యాధి కేవలం మైకోబాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే సాధారణ అంటువ్యాధని, భయంకరమైన వ్యాధి కాదని, చికిత్స తీసుకుంటే క్రమేపి తగ్గుతుందని ఆయన స్పష్టం చేసారు. కుష్టు వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధని ప్రారంభ దశలోనే గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా లభించే ఔషధ చికిత్స తీసుకుంటే, వ్యాధి పూర్తిగా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. చికిత్స తీసుకునే సమయంలోనూ, తర్వాత కూడా ఈ కుష్టు వ్యాధి ఇతరులకు వ్యాపించదని పేర్కొన్నారు. చర్మంపై తిమ్మిరి (స్పర్శ తెలియకపోవడం) లేత మచ్చలు, చేతులు, కాళ్లలో తిమ్మిరి, బలహీనత, ముఖంపై బొడిపెలు రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే కుష్టు వ్యాధి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. విద్యార్థులకు కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించేందుకు వ్యాధికి సంబంధించి చిత్రాలు, కథలు కుష్టు వ్యాధిపై రంగుల చిత్రాలు చూపించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కుష్టు వ్యాధికి సంబంధించిన అపోహలను తొలగిస్తూ, వాస్తవాలను తెలియజేసే విధంగా వైద్య సిబ్బంది కుష్టి వ్యాధి పై వీడియోలు, రీల్స్ తయారుచేసి విద్యార్థులకు చూపించాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉంటే అడగడానికి అవకాశం ఇవ్వాలన్నారు. విద్యార్థులకు ముఖ్యంగా పచ్చకామర్లు, మలేరియా, కుష్టు వ్యాధి, టిబి, ఎనిమియా వ్యాధులపై పూర్తి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ముఖ్యంగా 15 నుండి 26 వయసులో ఉన్న వారికి కుష్టి వ్యాధిపై అవగాహన కల్పిస్తే రాబోయే తరాల వారు వ్యాధి బారిన పడకుండా ఉంటారని వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి శుభ్రతను పాటించాలని, తరచూ చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ముఖ్యంగా తిన్న తర్వాత, బయటి నుంచి వచ్చిన తర్వాత చేతులు శుభ్రపరచుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బలవర్ధకమైన ఆహారం తీసుకుంటే శరీరానికి ఎలాంటి వ్యాధులు దరి చేరవన్నారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నిర్ములన కార్యక్రమం గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్. భాస్కరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయగౌరి, మలేరియా ప్రోగ్రాం అధికారి డా. టి. జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 ఉంటే 20 వరకు నిర్వహిస్తున్నట్లు కళాశాల లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు తామరకండి గణేశ్ కుమార్ తెలిపారు. మొదటిరోజు శుక్రవారం నాడు భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అన్నారు. విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాలను, పలురకాల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు, వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి, సీనియర్ లెక్చరర్ కె రోజా, అధ్యాపకులు ఎన్ సత్యనారాయణ, కొత్తాడ శంకరరావు, గుప్తా, వైకుంఠరావు,ఎం ఎల్లంనాయుడు, కె.శ్రీనివాసరావు, శంకరరావు, పల్లునరావు, ఎన్ వెంకటరమణ, బి.తిరుపతిరావు, ఎం రమేష్, ఎం సౌజన్య, ఉమామల్లేశ్వరి, గౌరీశంకర్రావు, టి కిషోర్ కుమార్,నరేంద్ర, జగదీశ్వరరావు, హేమసుందరరావు, డాక్టర్ శంకరరావు, గణేశ్ కుమార్, మాధవనాయుడు, వాసు, నవీన్ కుమార్లు, లైబ్రరీ సహాయకురాలు కమల నాన్ టీచింగ్ స్టాఫ్, కళాశాలవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్సీ భవనానికి ప్రభుత్వ విప్ శంకుస్థాపన

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల.2 ప్రాంగణంలో గౌడు వీధికి ఎదురుగా ఉన్న స్థలంలో శనివారం ఎంఆర్సి నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి భూమి పూజ చేశారు. భవన నిర్మాణం తొందరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, ఎన్.సత్యనారాయణ మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్ తేదేపా నాయకులు, బలగ రామకృష్ణ, సుకేష్, కర్రి శ్రీను, చంటి, సాయి మండల విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శక్తి టీంలు అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్.పి ఎస్వీ మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం, శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్, ఎ.ఎస్.పి మనీషా వంగలరెడ్డి సూచనల మేరకు శక్తి టీమ్ శనివారం పార్వతీపురం చర్చివీధిలోని డివిఎంఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అలాగే మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు, పార్వతీపురం పట్టణం నందు వున్నటువంటి విద్యార్థులకు పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డ్రగ్స్ 1972, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈగిల్ మరియు బాల్య వివాహం 1098, డయల్ 112 సేవలపై మహిళల రక్షణ చట్టం, ఆన్ లైన్ మోసాలు తగు జాగ్రత్తలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని మార్చి 13న శక్తి యాప్ లాంచ్ చేయడమైనదని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థి శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం 1 ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు (1154) పాల్గొన్నారు.

శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : స్థానిక శాఖ గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని, ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి మరింత ఉన్నత విజ్ఞానం పెంపొందించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు, శాఖ గ్రంథాలయం సిబ్బంది సుబ్బారావు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యుత్ లైన్‌మేన్ మృతి

విశాలాంధ్ర-వై.రామవరం : శనివారం రాజమహేంద్రవరం వద్ద కొంతమూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో వై.రామవరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో దేవరమడుగుల ఫీడర్‌లో పనిచేస్తున్న లైన్ మేన్ పత్రి ప్రభాకర్ (34)మృతి చెందాడు. ఇతనిది మారేడుమిల్లి మండలం నర్సాపురం గ్రామం.మృతునికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు.సమాచారం తెలుసుకున్న స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. తోటి ఉద్యోగి ఆకస్మికంగా మృత్యువాతకు గురవడం బాధాకరమని ఏఈ అబ్బాయి దొర,లైన్ ఇనస్పెక్టర్ కృష్ణా రెడ్డి,ఇతర సిబ్బంది ఆవేదన చెందారు.కుటుంబీకులకు సంతాపం ప్రకటించారు.

జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఆదివాసీ (గిరిజన) బాలిక

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండలంలోని సోములగూడెం గ్రామంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని మడకం సురేఖ జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు మడకం భద్రమ్మ, పూరి శివ కుమార్ తెలిపారు. ఈ నెల 4, 5, 6 తేదీలలో జిల్లా పరిషత్ పాఠశాల నున్న, విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 33 కేజీల విభాగా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సంపాదించుకుందని అన్నారు. జనవరి మొదటి వారంలో ఢిల్లీ లో జరగనున్న జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైన సురేఖ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, పాఠశాల సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రుల కుటుంబ సభ్యులు, మిత్రులు ఆమెను అభినందించారు. రాష్ట్ర స్థాయి ట్రైబల్ మీట్ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు దర్తీ అభ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా గిరిజన స్వాభిమాన ఉత్సవాలు ఈ నెల 10,11,12 తేదీలలో గీతం యూనివర్సిటీ రుషికొండ విశాఖపట్నం లో రాష్ట్ర స్థాయి ట్రైబల్ మీట్ మరియు స్పోర్ట్స్ మీట్ లో భాగంగా రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీల్లో ఆరవ తరగతి విద్యార్థిని ముచ్చిక హరిణి ద్వితీయ స్థానంలో ప్రతిభ కనబరిచింది మరియు రాష్ట్ర స్థాయి డ్రాయింగ్ పోటీల్లో ఏడవ తరగతి విద్యార్థిని వంజం అమూల్య తృతీయ స్థానంలో ప్రతిభ కనబరిచిందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు నిత్యం కఠోరంగా శ్రమించాలని, ప్రతి విద్యార్థి వీరిని ఆదర్శంగా తీసుకుని క్రీడారంగంలో తమ ప్రతిభ చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వెంకటరెడ్డి, లక్ష్మీ, రమాదేవి, వీర్రాజు, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డిశంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-బెలగాం : డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు అన్నారు. శనివారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో పోలీసు శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో కేసులను ఇరువురి అంగీకారంతో రాజీ చేయడం జరుగుతుందని అందుకు తగిన బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించడానికి లోక్ అదాలత్ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, ఇతర వివాదాలను లోక్ అదాలత్ లో పరిష్కరించడం జరిగితుందని పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు కేసులను రాజీ చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గుతాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగేకన్నా కేసులను సామరస్యంగా పరిష్కరించుకుని రాజీ చేసుకోవడమే ఉత్తమ మార్గమని తెలిపారు. కోర్టుకు ఎటువంటి ఫీజు చెల్లించకుండా, కేసులు రాజీ చేసుకోవచ్చని సూచించారు. లోక్ అదాలత్ లో బాధితులకు న్యాయం త్వరగా లభించే అవకాశం ఉంటుందని ప్రతీ కక్షిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పోలీసు శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్, న్యాయవాదులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక మండలాన్ని తెలంగాణలో కలపండి

- జె.పి ఇంచార్జి అజ్మీర సీతారామ్ - అఖిలపక్ష నాయకులు నాయక్ వినతి

విశాలాంధ్ర-ఎటపాక : ఎటపాక మండలాన్నీతెలంగాణలో కలపాలని అఖిలపక్ష నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జి అజ్మీర సీతారామ్ నాయక్ ను హన్మకొండ లో ఆయన స్వగృహం లో అఖిల పక్ష నాయకులూ కలిసి వినతి పత్రం అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పోలవరం ముంపుకు గురి అవుతున్న 7 విలీన మండలాలలో భాగంగా భద్రాచలం గ్రామీణ ప్రాంతాన్ని ఎటపాక మండలంగా ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేశారు. నాటి నుంచి నేటి వరకు మండలంలో ప్రజలు పరిపాలన పరమైనటువంటి సౌలభ్యం లేక జిల్లా కేంద్రం కు,డివిజన్ కేంద్రం కు వెళ్లాలంటే వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని . అదే విధంగా విద్య,వైద్యం కోసం తెలంగాణ ప్రాంతాల మీద ఆధార పడాల్సి వస్తుందని, అసలు పోలవరం ముంపు లో ఎటపాక మండలం 41.15 కాంటూరు లెవెల్ లో లేనందున్న తిరిగి కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి యధావిదంగా భద్రాచలం రూరల్ మండలాన్ని తెలంగాణలో కలపాడానికి కృషి చేయాలని మాజీ ఎంపి, సీతారామ్ నాయక్ కు విన్నవించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర పునర్విభజన అనంతరం 7 వీలిన మండలాలను ఆంధ్రలో కలపడం అన్యాయమని ఆరోజు ఎంపీగా ఉన్నప్పుడు నేను కూడా పార్లమెంట్లో ప్రస్తావించానని, తప్పకుండా ఈ విషయంపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాస్తానని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. మూడే సతీష్ కుమార్ నాయక్,పూసం రాఘవయ్య, తానికొండ శ్రీనివాస్, గొల్లపల్లి శివబాబు,అపకా రాంబాబు పాల్గొన్నారు.

సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-బెలగాం/కొమరాడ : సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ 9వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 6, 7 తేదీల్లో కడపలో జరుగనున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని శనివారం కొమరాడ మండలం కంబవలస పంచాయతీ కోనవలస గిరిజన గ్రామంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి. సంగం, గిరిజన సంఘర్ష మోక్ష మండల నాయకులు వెంకట్రావు మాట్లాడుతూ కార్పొరేట్ మతతత్వం మనువాద శక్తులను ప్రతిఘటిద్దామని, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రజాస్వామ్యం వర్ధిల్లే ప్రజల ఆంధ్రప్రదేశ్ ను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి సంపద సృష్టిస్తూ సంక్షేమం తెస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన డబుల్ ఇంజన్ సర్కారు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని హామీలు ఇచ్చిన బాబు ప్రస్తుతం సంపదను కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే కార్యక్రమంలో ఉన్నారని, ప్రజా సంపదయిన లాభాల్లో నడుస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంధ్య, గౌరీశ్వరయ్య, నిర్మల, లక్ష్మి, రామారావు, సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతతో పాటుగా పరిశరాలు పరిశుభ్రత ముఖ్యం

స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-కురుపాం : ప్రతీఒక్కరు వ్యక్తిగత శుభ్రత తో పాటుగా పరిశరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఫలితంగా సమాజం ఆరోగ్య వంతంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి సూచించారు. శనివారం కురుపాం ఆదర్శ పాఠశాలలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రజలందరూ స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ప్రతీ నెలా మూడవ శనివారం జరిగే స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఆమె తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, చేతులు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. గతనెల నుండి వ్యక్తిగత శుభ్రతపై ముస్తాబు అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వ్యక్తిగత శుభ్రతే మన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుందన్నారు. రాష్ట్ర విప్ జగదీశ్వరి మాట్లాడుతూ చదువుకునే పిల్లలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఎలా ఉన్నారో అలానే పాఠశాలలో కూడా ఉంటే పాఠశాల వల్ల ఉపయోగం విద్యార్థులకు ఉండదని ఏ విషయాన్నైనా అర్థం చేసుకుంటేనే చదువు మీకు ఉపయోగ పడుతుందని, అర్థం చేసుకోకపోతే చదువుకున్నా ఉపయోగం ఉండదని విద్యార్థులకు సూచించారు. పరీక్షల కోసం బట్టీపట్టి చదివితే సర్టిఫికెట్ వస్తుంది గానీ చదువు యొక్క ప్రాముఖ్యత తెలియదని కలెక్టర్ పిల్లలకు హితవుపలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, సర్వ శిక్షాభియాన్ ఏపిసి తేజేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, సుకేష్ చంద్ర పండా, బలగ రామకృష్ణ, కర్రి శ్రీను, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పిఎం జన్మాన్ ఇళ్ళు ప్రారంభం

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని గొటివాడ పంచాయతీ నేరేడు వలసలో నిర్మాణం పూర్తి చేసిన ప్రధానమంత్రి జన్మాన్ ఇళ్ళు ను ఇన్చార్జి హౌసింగ్ పి డి డాక్టర్ ధర్మచంద్ర రెడ్డి శనివారం ఉదయం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ళు సకాలంలో నిర్మించు కోవాలని లబ్ధిదారులకు సూచించారు. నిర్మణాలు పూర్తి చేసిన లబ్ధిదారులు పువ్వుల బూది ,బిడ్డిక వెంకన్న లకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎఈఈ అచ్చెయ్యమ్మ ,హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ఆదివాసీల పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బీర్సా ముండా అని అల్లూరి యువజన సేవా సంఘం మండల అధ్యక్షుడు కె. సూర్య ప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలోని అల్లూరి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో బీర్సా ముండ 150 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అడవి, భూమి, నీరు కాపాడుకోవడమే ఆయన ఆశయ సాధనా అని అన్నారు. ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన యోధుడని చెప్పారు. బీర్స ముండా స్ఫూర్తితో అన్ని పరిరక్షించుకోవడానికి యావత్ ఆదివాసి సమాజం కలసి రావాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అల్లూరి యువజన సేవా సంఘం మండల కార్యదర్శి నవసూర్య, సభ్యులు, ఉదయ్ స్వరూప్, అరుణ్ రాజ్ అభి, వికాస్, అవినాష్, అబ్బాస్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : భగవాన్ బిర్సా ముండా చేసిన ఉద్యమాలు

గిరిజన సమాజానికి స్ఫూర్తి అని పీఏసీఎస్ చైర్మన్ గెమ్మెల అబ్బాయి నాయుడు అన్నారు. బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను పెద బరడ పంచాయతీలో ఆ పంచాయతీ సర్పంచ్ సమిడి గోపాల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్న కేశవ నాయుడుతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భగవాన్ బీర్సా ముండా గిరిజనోద్ధరనకు చేసిన కృషి నేటి గిరిజన సమాజానికి స్ఫూర్తి దాయకం అన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలో జన్మించిన బిర్సా ముండా 25ఏళ్ల ప్రాయంలోనే ప్రాణాలు కోల్పోయి నప్పటికీ ఆ ప్రాంతంలో ఎన్నో పోరాటాలు చేసి ఆ ప్రాంత ప్రజల చేత భగవాన్ బిరుదాంకితుడు అయ్యాడన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా గిరిజనులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెదబరడ పంచాయతీ వార్డ్ సభ్యుడు కోసూరు లక్ష్మణ్, పీసా ఉపాధ్యక్షులు పొట్టుకూరి దారబాబు, విఆర్ఓ శ్రీను, సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడిలు, అధికసంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బెలగాం : పార్వతీపురం గిరిజన భవనంలో ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఆయన సేవలను స్మరించుకుంటూ ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ కొండగొర్రి ధర్మారావు ఆధ్వర్యంలో వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు. కందికొత్తలు పాటని ఈ సందర్భంగా ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ నవంబర్ 15వ తేదీన దేశవ్యాప్తంగా భగవాన్ బిర్సా ముండా జయంతిని నిర్వహిస్తారని ఆయన బ్రిటిష్ పాలనకు, మిస్సనరీస్ కు వ్యతిరేకంగా, గిరిజన హక్కుల, గిరిజన సంస్కృతీ సాంప్రదాయాలు కోసం పోరాడిన గొప్ప గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడని కొనియాడారు. భారత గిరిజనుల చరిత్ర, సంస్కృతి, వారసత్వంను గౌరవించడానికి, గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం, వీరత్వం, సేవలను గుర్తించడానికి, గిరిజన సమాజం దేశ నిర్మాణంలో చేసిన ముఖ్యమైన పాత్రను గుర్తుచేసుకోవడానికి, బిర్సా ముండా, టాంట్యా భీల్, కోమరంభీం, గాం గంటం దొర, గాం మల్లు దొర వంటి గొప్ప గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించడానికి జనజాతీ గౌరవ దివస్

జరుపుకుంటారని అన్నారు. గిరిజన సంస్కృతి, కళల ప్రదర్శనలు, సదస్సులు, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు, గిరిజన నాయకులకు సత్కారాలు, పాఠశాలల్లో వ్యాసరచన, ప్రసంగ పోటీలు, గిరిజన చరిత్రపై ప్రదర్శనలు, ఫోటో ఎగ్జిబిషన్లు ఈ రోజున ఏర్పాటు చేయాలని అన్నారు. జనజాతీ గౌరవ దివస్ అనేది గిరిజనుల గొప్ప చరిత్ర, సంస్కృతి, మరియు స్వాతంత్ర్య పోరాటంలో వారి త్యాగాలను గౌరవించేదని అన్నారు. కార్యక్రమంలో ఎజెఎసి వైస్ చైర్మన్ నిమ్మల సురేష్, పిఆర్ఓ ఆరిక నీలకంఠం, జానపద సెక్రెటరీ కొండగొర్రి జయన్న, వివిధ సంఘాల నాయకులు దుక్క సీతారాం, ఆరిక చంద్రశేఖర్, ఇంటికొప్పల రామకృష్ణ, ఎల్. లోవరాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం : జన జాతీయ గౌరవ దివాస భగవాన్ బిర్సా

ముండా జయంతి ని పురస్కరించుకొని దేవీ పట్నం మండలం లోని దేవారం గ్రామ పంచాయితీ పోతవరం గ్రామంలోని పాత రైతు భరోసా కేంద్రంలో అధికారికంగా నిర్వహించిన ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు,జన జాతీయ గౌరవ దివాస్ సందర్భంగా భగవాన్ బిర్సా ముండా 150 వ, జయంతి వేడుకలు సందర్భంగా ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శరభవరం,దేవారం ఎంపీటీసీ సభ్యులు వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ ఆనాడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ఆదివాసి హక్కులు చట్టాలు పరిరక్షణ కోసం,భూమి,నీరు,అడవి సహజ సంపదల పరిరక్షణ కోసం,ఆదివాసి సంస్కృతి పరిరక్షణ కోసం అమాయక ఆదివాసీలను చైతన్యం చేసి బ్రిటిష్ వారితో యుద్ధం చేసి వీరమరణం పొందిన భగవాన్ బిర్సా ముండా నేటితరం ఆదివాసీ యువతీ యువకులకు ఆదర్శం అన్నారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ మణికంఠ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం మొట్టమొదట పోరాడిన యోధులు ఆదివాసులే అన్నారు. నేడు జన జాతీయ గౌరవ దివాస్ భగవాన్ బిర్సా ముండా జయంతి 150వ సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకోవడం, జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం ద్వారా ఆదివాసీ పోరాటయోధుల ఆత్మగౌరవం, కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి తెలుస్తాయన్నారు. చదువు ఒక్కటే ఎవరినైనా ఉన్నత స్థానంలో నిలబెడుతుందన్నారు. ఈ ప్రపంచాన్ని మార్చగలగే ఒకే ఒక్క ఆయుధం చదువు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆదివాసి పిల్లలందరూ చదువుకునేందుకు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.అలాగే ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ ఆదివాసీ పోరాటయోధులు పోరాడి సాధించిన 1917, 1/59, 1/70 మొదలైన భూమి చట్టాలు, పెసా చట్టం, అటవీ హక్కుల చట్టం, 2013 పోలవరం భూ సేకరణ చట్టం మొదలైన చట్టాలు పటిష్టంగా అమలు కావాలంటే, భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్డ్, 6వ షెడ్యూల్డ్ పటిష్టంగా అమలు కావాలంటే, ఆదివాసీలందరికీ నాయం జరగాలంటే ప్రత్యేక దేశం ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మరి కొంతమంది ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసి పార్టీ దేవీపట్నం మండల అధ్యక్షులు చవలం విద్యాసాగర్,కారం రంగారావు,కలుం వెంకన్న దొర, చవలం పోచమ్మ వార్డ్ మెంబర్, కొమరం పెద్ద దొర,కారం సత్యనారాయణ దొర, మాజీ సొసైటీ చైర్మన్ తుర్రం రామకృష్ణ దొర, వార్డ్ మెంబర్ కలుం వెంకన్న దొర, కుంజం అబ్బులు దొర,గ్రామ కమిటీ యూత్ సభ్యులు కుంజం రామకృష్ణ దొర,కొమరం గణేష్ దొర, కుంజం రామన్న దొర, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ కారం లక్ష్మి,డ్వాక్రా గ్రూప్ మహిళలు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట : స్వాతం త్ర్యసమరయోధుడు, ఆదివాసి

హక్కుల కోసం ఉద్యమించిన పోరాట యోధుడు భీర్షముండా 150 జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్‌లో శని వారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అల్లూరి జిల్లా కలె క్టర్ దినేష్ కుమార్ పాల్గొని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణములో ఏర్పాటు చేసిన భీర్షముండా చిత్రపటానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి,భూమి,నీరు కాపాడు కోవడమే ఆయన ఆశయ సాధనా అని అన్నారు. ఆదివాసుల హక్కు ల కోసం పోరాడిన యోధుడని ఆయన చెప్పా రు.బీర్స ముండా ఆశయ సాధన కొరకు మనమంద రం కృషి చేయాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సన్యాసి రావు, ఎమ్మార్వో శ్రీనివాస రావు, డిప్యూటీ తాసిల్దారు మోహ న్ రావు, పంచా యతీరాజ్ ఏఈ ఎస్ సంజీవ రావు, ఆర్ ఐ సీతమ్మ, ఐసిడిఎస్ సిడిపిఓ సువర్ణమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ ధ్రువకుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్ బాబు, అగ్రికల్చర్ ఆఫీసర్ సుధాకర్ బాబు జూనియర్ అసిస్టెంట్ వెంకటర మణ,స్థానిక సర్పంచ్ వెంకటపూ ర్ణిమ ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, విజయ భాస్కర్, సచివాల సిబ్బం ది, తదితరులు పాల్గొన్నారు.

చింతూరు : ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం

మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని "జన్ జాతీయ గౌరవ దివాస్" శనివారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. రత్న మాణిక్యం తెలియజేశారు. తొలుత బిర్సా ముండా చిత్రపటానికి ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన ఉద్యమ నాయకుడు చిన్న వయస్సులోనే జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన బిర్సా ముండా సేవలను కొనియాడారు. గిరిజన సమస్యలను తన సమస్యలుగా భావించి వారిని చైతన్యపరచి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎమ్.శేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో సమర శంఖం పూరించిన ఆదివాసీల ఆరాధ్య నాయకుడు బిర్సా ముండా చరిత్ర ప్రధాన ఘట్టమన్నారు. 25 సంవత్సరాలు నిండకముందే తన జీవితాన్ని గిరిజన ప్రజల కొరకు త్యాగం చేసిన మహనీయుడు, భగవాన్ బిర్సా ముండా అన్నారు. ఈ కార్యక్రమంలో చరిత్ర విభాగాధిపతి, బి.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. సాయికుమార్, డాక్టర్ వై. పద్మ, జి.వెంకటరావు, ఆర్.మౌనిక, ఎన్.ఆనంద్, కేఎల్.ప్రసన్న కుమారి, కె. కీర్తి, కిరణ్మయి, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస : భారతీయ అదిమ జాతుల స్వాతంత్ర్య పోరాటం గిరిజన జానపద నాయకుడు బిర్సా ముండా 150 వ జయంతి ఉత్సవాలు ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘ అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగాముందుగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పన్నుల కోసం అలుపెరగని పోరాటం చేసి అతి చిన్న వయసులోనే బ్రిటిష్ పాలకులపై జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేసి

మరణించిన గొప్ప గిరిజన నాయకుడు బిర్సా ముండా అని ఆయన కొనియాడారు . అనంతరం ఆయన జయంతి సందర్భంగా చినమేరంగి సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ రావాడ రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ రోగులకు పండ్లు రొట్టెలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి మధు ఉపాధ్యక్షులు ఎస్ మానికేశ్వరరావు వి సింహాచలం ట్రైబల్ రైట్స్ ఫారం అధ్యక్షులు ఇంటికొప్పల రామకృష్ణ ఎస్ శ్రీనివాసరావు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జీకే విధి : గాలికొండ సచివాలయంలో పంచాయతీ సర్పంచ్

కాకూరి బొజ్జబాబు ఆధ్వర్యంలో బీర్సా భగవాన్ ముండా 150 వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటాన్ని ఘనంగా నివాళులర్పించారు. గాలి కొండ సర్పంచ్ కె .బుజ్జి బాబు ఏ .దా రకొండ వైస్ సర్పంచ్ ఎం. చంటి బాబు మాట్లాడుతూ బీర్స ముండ స్ఫూర్తితో ఆయన ఆశయలను కొనసాగించాలని ,మన గిరిజన హక్కులు చట్టాలు రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గాలి కొండ సెక్రటరీ సత్యనారాయణ, ఏ దారకొండ సెక్రటరీ వి హరికృష్ణ, డి ఏ ఎల్ ప్రసాద్, వెల్ఫర్ అసిస్టెంట్ సత్యవతి, వివిధ గ్రామల నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

మండలంలో వంచుల పంచాయితీ కార్యాలయంలో సెక్రెటరీ శివ, టిడిపి గ్రామ కమిటీ పంచాయితీ అధ్యక్షులు

ఆరడ గాబ్రియేల్ ఆధ్వర్యంలో బీర్సా ముండా 150 వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటాన్ని ఘనంగా నివాళులర్పించారు. మాట్లాడుతూ ప్రతి ఒక్క గిద్దలూరు బిర్ష ముండ ఆశయ సాధన కోసం గిరిజన చట్టాలైన 1/70 చట్టం. పిసా చట్టం జీవో నెంబర్ 3 .గిరిజనులకు ఉన్న అనేక చట్టాలపై పోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖ పల్లి లోని కస్తూర్బా గాంధీ గురుకులంలో ఆదివాసి గిరిజన

సంఘం ఆధ్వర్యంలో బిర్సా ముండా150వ జయంతి నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి గిరిజన సంఘం అధ్యక్షులు కారం. సుందరయ్య మండల కార్యదర్శి పూనం. ప్రదీప్ కుమార్ ఎంపీపీ కారం లక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన ఉద్యమ నాయకుడు చిన్న వయస్సులోనే జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన బిర్సా ముండా సేవలను కొనియాడారు. గిరిజన సమస్యలను తన సమస్యలుగా భావించి వారిని చైతన్యపరచి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో సమర శంఖం పూరించిన ఆదివాసీల ఆరాధ్య నాయకుడు బిర్సా ముండా చరిత్ర ప్రధాన ఘట్టమన్నారు. 25 సంవత్సరాలు నిండకముందే తన జీవితాన్ని గిరిజన ప్రజల కొరకు త్యాగం చేసిన మహనీయుడు, భగవాన్ బిర్సా ముండా స్ఫూర్తితో పనిచేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కారం సత్తిబాబు, పూసం. సత్తిబాబు, పండ వెంకటేశ్వర్లు గొర్రె రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : దేశాన్ని పీల్చిపిప్పి చేసిన బ్రిటిష్ అణచివేతలకు, అకృత్యాలకు వ్యతిరేకంగా గిరిజనులను ఏకీకృతం చేసి తిరుగుబాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన వీరుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు మారేడుమిల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. 25ఏళ్లకే ప్రాణత్యాగం చేసిన ఈ మహావీరుడికి పాల్గొన్న ప్రతి ఒక్కరూ వందన సమర్పణ చేసి అయన పోరాటాన్ని చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు సార్ల లలిత కుమారి, జడ్పిటిసి గొర్లె బాలజి బాబు, ఎంపిటిసి లక్కొండ రవికుమార్, ఉప సర్పంచ్ బొడ్డేటి వీరబాబు, కూటమి నాయకులు టిడిపి అధ్యక్షులు గురుకు శేషు కుమార్, జనసేన అధ్యక్షులు మళ్ళా దుర్గా ప్రసాద్, ఉపాధ్యక్షులు సన్యాసి రెడ్డి, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు బిసేట్టి అప్పాజీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. రవి కిషోర్, మారేడుమిల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

కురుపాం : బియ్యలవలస పంచాయితి దురిబిలి లో యస్

సొసైటీ ఆధ్వర్యంలో బిర్స ముండా 150 వ జయంతి వేడుకలు నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ పువ్వుల అజ్జారి బిర్శ ముండా చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమించటం జరిగిందని ఆదివాసీ హక్కుల కోసం పోరాటం చేసి 25 సంవత్సరాల వయసు లోనే అమరుడు అయ్యారని ఆయన పోరాట స్ఫూర్తితో ఆదివాసీ యువత హక్కుల సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్, స్థానిక పంచాయితి సెక్రటరీ వెంకట నాయుడు, మాజీ సర్పంచ్ పువ్వుల పత్తి, దురైబిలి, సూర్య నగర్ ,పెల్లి వలస గ్రామల యువత, మహిళలు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం స్థానిక పాఠశాల పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

సీలేరు : జీకేవీధి మండలం దారకొండలో రాష్ట్రీయ స్వయం

సేవక్ సంఘం ఆధ్వర్యంలో శనివారం బిర్సాముండా 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకరి విష్ణుమూర్తి మాట్లాడుతూ భారత ఆదివాసీ చరిత్రలో బిర్సాముండాకు సువర్ణ అక్షరాలతో లిఖించబడిందన్నారు. 1875 నవంబర్ 15న జార్ఖండ్‌లోని చటా నాగాపూర్ ప్రాంతంలో ఉలిహాట్ గ్రామంలో జన్మించిన బిర్సాముండా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గొప్ప తిరుగుబాటు చేశారన్నారు. అదే విధంగా గాలికొండ సచివాలయంలో కూడా బిర్సాముండా జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కే.బుజ్జిబాబు, ఎ.దారకొండ ఉప సర్పంచ్ ఎం.చంటిబాబు, పంచాయతీ సెక్రటరీ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : మనం నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం నాడు గుమ్మలక్ష్మీపురం మండల ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐ.వి.లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులు ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే గౌరవ శ్రీమతి తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రతినెల మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఎమ్మెల్యే గారు తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, చేతులు ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని సూచించారు. మనం నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో భాగస్వామ్యం కావాలని అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కద్రక కళావతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణరావు, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, ఎమ్మార్వో శేఖరం, నాయకులు ప్రసాద్ దామోదర్ రావు, కొండలరావు రామారావు, సుబ్బలక్ష్మి, రాజు, శరత్, బాలు, అప్పలస్వామి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట : మండల కేంద్రంలో స్వచ్ఛందర స్వర్ణంధ్ర ర్యాలీ కార్యక్రమానికి అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదుగా కామయ్యపేట జంక్షన్, వరకు ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలి వద్ద మానవహారం చేపట్టారు. అనంతరం స్వచ్ఛఆంధ్ర, స్వ ర్ణాంధ్ర పాటించాలని కోరుతూ ఆయన అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యా ధులు ప్రబలకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు ని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇప్పటివరకు నిర్మాణం పూర్తి చేసిన వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ వినియోగించే విధంగా సచివాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన పరచాలని ఆయన కోరారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలందరూ అవగాహన పొందిన నాడే స్వచ్ఛంధ్ర, స్వచ్ఛభా రత్ విజయవంతం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంపై ప్రతి ఒక్క అధికా రులు దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సన్యాసిరావు, ఎమ్మార్వో శ్రీనివాస రావు, డిప్యూటీ తాసిల్దారు మోహన్‌రావు, పంచాయతీరాజ్ ఏఈ ఎస్ సంజీవరావు, ఆర్ఐ సీతమ్మ, ఐసిడిఎస్ సిడిపిఓ సువ ర్ణమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ ధ్రువకుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్‌బాబు, అగ్రికల్చర్ ఆఫీసర్ సుధాకర్ బాబు, జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, స్థానిక సర్పంచ్ వెంకటపూర్ణిమ ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, విజయ భాస్కర్, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్వతీపురం రూరల్ : ప్రజా క్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలలో పాటు అభివృద్ధి

కార్యక్రమాలలో ప్రజలు కూడా స్వచ్ఛందంగా భాగస్వాములై వారి వారి గ్రామాలను అహ్లాదకరంగా, పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారిని ఎం సుధారాణి అన్నారు. ప్రభుత్వ సూచన మేరకు శనివారం మండలంలోని పెదమరికి పంచాయతీలో స్వర్ణాంధ్రబి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారిని ఎం.సుధారాణి గ్రామంలో పర్యటించి అంగన్వాడీ కేంద్రంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో సందర్శించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలతో పాటు పాఠశాల విద్యార్థులకు వివరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఎక్కడికి అక్కడ మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం సురేష్ తో పాటు ఎంపీడీవో సత్యం వెలుగు ఏపిఎం సన్నిబాబు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పార్వతీపురం రూరల్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందని మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి బత్తుల రాజ్ కుమార్ అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర గురించి వివరించి పాఠశాల చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. ఐడిబిఐ బ్యాంకు సౌజన్యంతో పాఠశాలలో ఏర్పాటుచేసిన నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభించారు. పాఠశాలకు నీటి శుద్ధి యంత్రాన్ని అందించడంలో సహకారం అందించిన జిల్లా విద్యాశాఖకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోన సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నల్లా బాలకృష్ణారావు, ఉపాధ్యాయులు వెంకటనాయుడు, మురళి, బీవీ పట్నాయక్, బి వి ఆర్ కె యం నాయుడు పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాడేరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా



చేపట్టిన 3 వ శనివారం నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమనికి పాడేరు గురుకుల కళాశాల లో చదువుతున్న విద్యార్థినిలు పాల్గొని ముందుగా కుమ్మరిపుట్ గ్రామానికి చేరుకొని పరిశుభ్రత, స్వచ్ఛతను చేస్తూ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామ పరిసరాల్లో చెత్త చెదారం తొలగించి పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచారు. అలాగే కళాశాల మైదానంలో మొక్కలు నాటి విద్యార్థులంతా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె.ధనలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ పద్మ, సీనియర్ అధ్యాపకులు రామ లక్ష్మి, ఏఎన్ఎం నిర్మలా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.సితారతోపాటు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అలాగే హెచ్ డబ్ల్యు సి సెంటర్స్ నందు స్వచ్ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర ప్రోగ్రామ్ ను డాక్టర్ నీలు ఫర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు .దీనిలో భాగంగా రేఖపల్లి పీహెచ్సీ స్టాఫ్, ఫీల్డ్ స్టాఫ్ పరిసరాల పరిశుభ్రత పాటించడం మొక్కలు నాటడం, మొక్కలు కు నీరు పోయడం,చెత్తను కాల్చటం హాస్పిటల్ చుట్టూ శుభ్రం చేయటం



వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణ లత, పిహెచ్ఎన్ భద్రకాళి, హెచ్వి సీత హాస్పిటల్ సిబ్బంది ఫీల్డ్ స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

మోతుగూడెం : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ



ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏ.పి.జెన్.కో లోయర్ సీలేరు చీఫ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ఎస్ ఈ చిన కామేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సామూహిక పరిశుభ్రత పాటించడానికి, పరిసరాలు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాలకృష్ణ,వరప్రసాద్, జేఏవో కిరణ్, ఉద్యోగులు, కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

వీరఘట్టం : మేజర్ గ్రామపంచాయతీ నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత పాటిస్తూ పంచాయతీ అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటిదగ్గర పరిశుభ్రత తో స్వచ్ఛ ఆంధ్ర గ తీర్చిదిద్దుకోవచ్చని అన్నారు. తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 4
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
ఆదివారం 16, నవంబరు 2025

పలు కార్యక్రమాలపై వీసీ నిర్వహణ

పంచాయతీ అధికారి తెలియజేసిన అంశాలను కార్యదర్శులు అమలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

విశాలాంధ్ర-సీతానగరం: గ్రామపంచాయతీలలో చేపట్టవలసిన పనులపై జిల్లా పంచాయతీ అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని, ఈ కార్యక్రమంలోని అందరు పంచాయతీ కార్యదర్శులు పాల్గొని వీక్షించినట్లు ఎంపీడీఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్ తెలిపారు. ఇంటి పన్నుల వసూలు, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహణ, వాటర్ ట్యాంకుల క్లీనింగ్ , క్లోరినేషన్, మలేరియా అవగాహన, గ్రామ పంచాయతీలో చేపట్టవలసిన పలుఅంశాలపై వీసిలో వివరించారన్నారు. జిల్లా

అసంపూర్తిగా ఆశ్రమ వసతి గృహ భవన నిర్మాణం

-ఆంధ్రా కశ్మీర్ లంబసింగి లో ఆదిలోనే నిలిచి పోయిన ఆశ్రమ వసతి గృహ భవన నిర్మాణం

-నాడు-నేడు పథకం కావడం వలన ఇతర గుత్తేదారులు చొరవ చూపని వైనం

-భవనాలు సరిపోక ఇబ్బంది పడుతున్న విద్యార్థినిలు, ఉపాధ్యాయునిలు

విశాలాంధ్ర-చింతపల్లి : ఆంధ్ర కశ్మీర్ గా రాష్ట్రవ్యాప్తంగా పేరెన్నిక గన్న లంబసింగి లో ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ వసతిగృహ భవన నిర్మాణం గడచిన కొన్నేళ్లుగా అసంపూర్తిగా నిలిచింది. నాడు నేడు పేరిట మంజూరైన ఈ భవన నిర్మాణాన్ని దక్కించుకున్న గుత్తేదారుడు మరణించడంతో నాటి నుండి నేటి వరకు ఆ భవన నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. దీనివలన ఆశ్రమ వసతి గృహ పాఠశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయునిలు భవనాలు సరిపోక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పిల్లర్ల స్థాయిలోనే దర్శనమిస్తున్న ఈ అసంపూర్తి భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులో తీసుకురావాలని పలుమార్లు పత్రిక ముఖంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికి నేటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో విద్యార్థులు అటు తరగతి లకు, ఇటు వసతికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శీతాకాలం వస్తే పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటుందని, ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందు తున్నప్పటికీ ఆశ్రమ వసతి గృహాల పరంగా ప్రభుత్వాలు విద్యార్థులకు తగిన విధంగా సౌకర్యాలు కల్పించకపోవడంతో విద్యార్థులే గాక, ఉపాధ్యాయులు సైతం అసౌకర్యాల నడుమ విధులు నిర్వహించాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. భవనాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతూనే అసంపూర్తిగా నిలిచిన భవన నిర్మాణ పిల్లర్లు విద్యార్థులు బట్టలు ఉతికి ఆరబెట్టుకునేందుకు ఉపయోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి నాడు నేడు ద్వారా నిర్మాణ పనులు ప్రారంభించి పిల్లర్ల స్థాయిలోనే అసంపూర్తిగా నిలిచిన ఆశ్రమ వసతి గృహ పాఠశాల భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని, ఇంత కాలం చదువులతో పాటుచాలీచాలని భవనాలలో వసతి పొందామని, ప్రస్తుతం శీతాకాలం కావడంతో చలి, విపరీతంగా కురుస్తున్న మంచు కారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత ఉన్న అధికారులు స్పందించి అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థినిలు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య మహా సభలు

ఆదివాసీ గిరిజనులు ఐక్యతగా తరలి రావాలి

పెద్దఎత్తున ర్యాలీ మహా సభ

విశాలాంధ్ర-మారేడుమిల్లి : ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య అల్లూరి సీతారామరాజు జిల్లా ద్వితీయ మహా సభలు ర్యాలీ పెద్ద ఎత్తున మారేడుమిల్లి ఆదివాసీ వర్తక కేంద్రం నందు ఈ నెల 18వ తారీఖున జరుగుతుందని మారేడుమిల్లి మండల గిరిజన ప్రాంత వాసులు తరలిరావాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ డివిజన్ కార్యదర్శి పిలుపునిచ్చారు. శనివారం మారేడుమిల్లి వారపు సంతలో సభను ఉద్దేశించి ప్రచారం చేస్తూ బ్రిటిష్ కాలం నుండి ఆదివాసు హక్కులను కొల్లగొడుతున్నారని 1/70 చట్టం పేరుకు మాత్రమే నని అమలు చేయటంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమవుతుందని,జిఓ నెంబర్ 3 రద్దుతో నిరుద్యోగం పెరిగిపోవటమే కాకా చదువుకున్న కుటుంబాలలో పేదరికం పెరుగుతుందని అసహనం వ్యక్తం చేసారు ఆదివాసీ సంక్షేమ నివాసాలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయలు కూడా కరువవుతున్నాయని, ఇప్పటి వరకు వందల సంఖ్యలో విద్యార్థులు సంక్షేమ వసతులలో మరణిస్తున్న పట్టించుకోని వైనం కనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆదివాసులకు తగినంత ఉపాధి కరువై పట్టణాలకు వలస బాట పడుతున్నారని, నిరుద్యోగుల భవిష్యతుకై ఐటిడిఏ చర్యలు ఏమి తీసుకుంటున్నారని ప్రశ్నించారు.కార్మికుల హక్కులపై ప్రభుత్వం నిరుగారుస్తుందని,ఆదివాసీ బిడ్డలు అందరు తమ యొక్క హక్కుల కోసం ఐక్య పోరాటం చేయాలని దీనిపై పెద్దఎత్తున ప్రభుత్వాన్ని ప్రశ్నించటం జరుగుతుందని ఆదివాసీ బిడ్డ ప్రతి ఒక్కరు తరలిరావాలని ద్వితీయ సభను జయ ప్రధం చేయాలనీ కోరారు.గిరిజన ప్రాంతాలలో ఇప్పటికి సరైన రోడ్డు, సదుపాయలు లేక గిరిజనులు తీవ్ర అవస్థలకు గురివుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సభకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఇంచార్జ్ జే.వి సత్యనారాయణ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారం ధారయ్య, సిపిఐ జిల్లా కార్య దర్శి పొట్టిక సత్యనారాయణ హాజరవుతారని పెద్దఎత్తున కార్మికులు, రైతులు ఆదివాసీలు తరలి రావాలని తెలియజేసారు.

20 లీటర్ల నాటు సారాతో ఒక వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఉన్న జియ్యమ్మ వలస మండలం లో గల కొత్త గూడ గ్రామ పరిధిలో నాటు సారా అమ్ముతున్న కొండ గొర్రు మహేష్‌ను పట్టుకొని అతడి వద్ద ఉన్న 20 లీటర్ల నాటు సారా ను సీజ్ చేసి అతడి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసామని ఎక్సైజ్ సిఐ పి.శ్రీనివాస్ తెలిపారు. అతడికి నాటు సారా సప్లై చేసిన జియ్యమ్మ వలస మండలం బిళ్ళమానుగూడ గ్రామానికి చెందిన ఆరిక సన్నాయి పై కూడా కేసు నమోదు చేసినట్లు అతడిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు.ఎస్ ఐ రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని పంచాయతీలలో సాసా ప్రోగ్రామ్

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర (సాసా) కార్యక్రమాన్ని శనివారం నాడు నిర్వహించడం జరిగిందని ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్ తెలిపారు.దీనిలో భాగముగా పెదభోగిల, అంటిపేట గ్రామాల్లోపాఠశాలలను సందర్శించి పలుచూరుచనలు చేశామన్నారు. ఆయా గ్రామ పంచాయతీల సిబ్బందితో కూడా సాసా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

ఎస్సీ ఎస్టీలకు ఉచిత సోలార్ విద్యుత్తు

ఎస్ ఈ కె.మల్లికార్జున రావు

విశాలాంధ్ర-పాచిపెంట:ఎస్సీ ఎస్టీల ఇల్లుకు ఉచితంగా సోలార్ విద్యుత్ కేంద్ర ప్రభుత్వం కల్పించనుందని విద్యుత్ శాఖ ఎస్ ఈ కెమల్లికార్జున రావు అన్నారు. శనివారం పాచిపెంట విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ఆయన సందర్శించి సోలార్ విద్యుత్ పై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పీఎం సోలార్ సూర్య గర్ పథకం ద్వారా 100 చదరపు గజాలు ఉన్న ఎస్సీ ఎస్టీల ఇల్లుకు సోలార్ విద్యుత్ కల్పించడం జరుగుత0దని చెప్పారు. లబ్ధిదారులు ఇల్లుకు వినియోగించగా మిగిలిన యూనిట్ కిలో వాట్స్ కి 200 రూపాయల చొప్పున కొనుగోలు చేయడం జరుగుతాదన్నారు. జిల్లాలో ఇప్పటికే 35033మంది లబ్ధిదారులు గుర్తింపు సర్వే చేపట్టడం జరిగిందని ఎస్సీలు14129, ఎస్టీలు 20804 గుర్తించగా ఈ మండలంలోని 5222 మందిని గుర్తించామన్నారు అలాగే జిల్లాలో జిల్లాలో ఆర్ ఏ ఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు ఈయనతో పాటు ఏడి ప్రసన్నకుమార్ స్థానిక విద్యుత్ ఏఈ సింహాచలం తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ లో కోటి సంతకాల

వైద్య కళాశాలల. పీపీపీ విధానం వ్యతిరేకిస్తూ

విశాలాంధ్ర -అనంతగిరి:ప్రభుత్వ వైద్య కళాశాల ల పిపిపి విధానంతో ప్రైవేటీకరణకు సిద్ధపడుతున్న తరుణంలో విధానానికి వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ శనివారం గుమ్మ కోట పంచాయతీ చిప్పపల్లి గ్రామంలో అనంతగిరి మండల అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ సమక్షంలో అరుకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మత్స్యలింగం మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్యవిద్య, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుఆటులోకి తేవాలనే సంకల్పంతో వైసిపి ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశాలలను మంజూరు చేస్తే, ఇపుడు వాటిని పిపిపి విధానంలో ప్రయివేటుకు కట్టబెట్టే కుట్రలను కూటమి ప్రభుత్వం చేయడం దుర్మార్గమన్నారు. దీనిపై గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు 45 రోజులపాటు కోటి సంతకాల సేకరణ చేపడుతున్నామన్నారు. అనంతరం వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్ కు నివేదిక అందిస్తామన్నారు.

ఆదివాసీల ఆరాధ్య దైవం భిర్సాముండ

ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం

విశాలాంధ్ర-గుమ్మకోట:ఆదివాసీల ఆరాధ్యదైవం భగవాన్ బిర్సా ముండా అని, గిరిజనుల సంక్షేమం కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి అని అరుకు లోయ శాసనసభ్యులు రేగం మత్స్యలింగం తెలిపారు. అనంతగిరి మండలంలోని గుమ్మకోట గ్రామ గ్రామ సచివాలయంలో శనివారం జన్ జాతీయ గౌరవ్ దివస్ దినోత్సవం, బిర్సా ముండా 150వ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే మత్స్య లింగం, అనంతగిరి మండల ఎంపీపీ నీలవేణి, సర్పంచ్ పాగి అప్పారావు పాల్గొన్నారు. ఆదివాసీల ఆరాధ్యదైవం భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ,పాడి కృష్ణమూర్తి మండల ఉపాధ్యక్షులు,పాగి అప్పారావు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు , ఎం కృష్ణ మండల వార్డ్ మెంబర్,దూరు గంగన్న దొర మాజీ జెడ్పిటిసి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి మూలం

విద్యాశాఖఅధికారి బి రాజ్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం:పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందని పార్వతీపురం మన్యంజిల్లా విద్యాశాఖ అధికారి బత్తుల రాజ్ కుమార్ గారు తెలిపారు. ఈరోజు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సిపురంను సందర్శించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర గురించి వివరించి పాఠశాల చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. ఐడిబిఐ సౌజన్యంతో పాఠశాలలో ఏర్పాటుచేసిన నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభించారు. పాఠశాలకు నీటి శుద్ధి యంత్రాన్ని అందించడంలో సహకారం అందించిన జిల్లా విద్యాశాఖకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోన సత్యనారాయణ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నల్లా బాలకృష్ణారావు, ఉపాధ్యాయులు వెంకట నాయుడు, మురళి, బీవీ పట్నాయక్, బి వి ఆర్ కె యం నాయుడు పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దీపోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర- సీతంపేట: మండలం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి పర్వ దినం పురస్కరించుకొని దీపోత్సవ కార్యక్రమం దేవాలయం ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రసాదాలను స్వీకరించారు.

సదరం ధ్రువీకరణ పత్రాలకు స్లాట్ బుకింగ్ ప్రారంభం

డైరెక్టర్ అఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్

విశాలాంధ్ర- చింతూరు: రాష్టం లో విభిన్న ప్రతిభావంతులకు వైకల్య నిర్ధారణకు ఈనెల 14వ తేదీ నుండి సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభించనున్నట్లు డైరెక్టర్ అఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్, డిసెంబర్ 2025 రెండు నెలలకుగాను సదరం స్లాట్ బుకింగ్ నిమిత్తం తమ దగ్గరలోని గ్రామ/వార్డ్ సచివాలయంలో సదరం స్లాట్ లు బుక్ చేసుకోవచ్చున్నారు. రాష్టం లోని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులలో మంగళవారం శారీరక, మానసిక, బధిరులు ,దృష్టి వైకల్యం ఉన్నవారికి ఏరియా హాస్పిటల్ లో శారీరక, దృష్టి వైకల్యం కలిగిన వారికి, సి.హెచ్.సి లో సోమవారం శారీరక వైకల్యం ఉన్నవారికి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్ ఐఏఎస్ తెలియజేసారు.

ప్రముఖ కవి డాక్టర్ అందెశ్రీ సంతాప సభ నిర్వహణ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం ఎన్జీవో హోంలో శనివారం ప్రజానాట్యమండలి కళాకారుడు బోనెల పరశురాం ఆధ్వర్యంలో ప్రజా కళాకారుడు ప్రముఖ కవి డాక్టర్ అందెశ్రీ సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు పిల్ల లక్ష్మనాయుడు మాస్టారు ఎం. తిరుపతిరావు, ప్రజానాట్యమండలి నాయకులు హెచ్. రామారావు, పి. వరాలు, జె. రామయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ కోరాడ ఈశ్వరరావులు ముందుగా అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ సామాజికంగా దళితులు గిరిజనులు వృత్తిదారులు పేదల సమస్యల పైన అనేక పాటల రాసి మానవతా విలువలను పెంచిన మహోన్నతమైన విలువలు కలిగినటువంటి కళాకారుడు డాక్టర్ అందెశ్రీ అని, ప్రకృతి కవిగా ప్రజల్లో గుర్తింపు పొందిన గొప్ప కళాకారుడు అని కొనియాడారు. మాయమైపోతున్నడమ్మా మనిసన్నవాడు మచ్చుకైనా లేదు చూడూ మానవత్వం ఉన్నవాడు అని లోకానికి మనిషి ఎలా ఉండాలనే చెప్పిన గొప్పమేధావి అని, జయహే జయ జయహే అని గీతం పాడి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని అన్నారు. అలాంటి కళాకారులు ప్రజా కళాకారులని ప్రజల కోసం తమ జీవితాన్ని త్యాగం చేసినటువంటి గొప్ప కళాకారులని స్మరించుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ప్రజామన్నల్ని పొందిన గొప్ప కవి అందెశ్రీ అని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా పేదల గుండెల్లో నిలిచిపోతాడని అన్నారు. జోహార్ కామ్రేడ్ డాక్టర్ అంజశ్రీ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, శ్రేయోభిలాషులు, ప్రజానాట్యమండలి సభ్యులు పాల్గొన్నారు.

బాలరాంలో ఘనంగా ఏకలవ్య పాఠశాల ప్రారంభం

విశాలాంధ్ర-కొయ్యూరు : పాడేరు నియోజకవర్గం కొయ్యూరు మండలం బాలారం గ్రామంలో నిర్మించిన ఆధునిక ఏకలవ్య పాఠశాల భవనాలను భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్, స్థానిక సర్పంచ్ అప్పలనర్స, ఎంపీపీ రమేష్‌బాబు తో కలిసి పాఠశాల భవనాలను ప్రత్యక్షంగా ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్ వి వి ప్రసాద్ మాట్లాడుతూ “2015లో అప్పటి విద్యాశాఖ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, మక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో మన కొయ్యూరు మండలానికి ఏకలవ్య పాఠశాలలను మంజూరు చేయడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడే బాలారం పాఠశాల భవన నిర్మాణానికి కావలసిన స్థలాన్ని కూడా కేటాయించాం. ఇప్పుడు మరోసారి తెలుగుదేశం ప్రభుత్వంలోనే ఈ శ్రేష్ఠమైన భవనాలు నిర్మాణం పూర్తి కావడం ఆనందంగా ఉంది” అని తెలిపారు.అలాగే, గతంలో కూడా గురుకుల పాఠశాల, బాలవరం హైస్కూల్ మంజూరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇదే ప్రభుత్వ కాలంలో జరిగినట్లు గుర్తు చేశారు. ఏకలవ్య పాఠశాల భవనాల వర్చువల్ ప్రారంభోత్సవం సందర్భంగా గౌరవ ప్రధానమంత్రికి కొయ్యూరు మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహశీల్దార్, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ , మాజీ జడ్పీటీసీ గాడి శీరామూర్తి, టిడిపి నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగర పంచాయతీ అత్యవసర సమావేశం

విశాలాంధ్ర-పాలకొండ:పాలకొండ నగర పంచాయతీ అత్యవసర సమావేశం శనివారం చైర్పర్సన్ ఆకుల మల్లీశ్వరి కుమార్ అధ్యక్షతన నిర్వహించారు కమిషనర్ రత్నరాజు పర్యవేక్షణలో అత్యవసర సమావేశం జరిగింది, ప్రభుత్వం విడుదల చేసినటువంటి ఎస్సీ ఎస్టీ ప్రత్యేక నిధులు పాలకొండ నగర పంచాయతీ పరిధిలో 20 వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు వేశారు వీటి తీర్మానం నగర పంచాయతీ సమావేశంలో తీర్మానం చేశారు 18 14 9 వార్డులలో ఎస్సీ,ఎస్టీ ఎక్కువ శాతం ఉన్నారని ఈ వార్డుల్లో కూడా ఎస్సీ ఎస్టీ నిధుల నుంచి అభివృద్ధి పనులు చేయాలని 18 వ వార్డు కౌన్సిలర్ కిల్లారి మోహన్రావు,లక్ష్మి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు మీ వార్డుల పరిధిలో అభివృద్ధి పనులు చేసేందుకు లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని కమిషనర్ కోరారు ఆయా వార్డుల పరిధిలోని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ సమావేశంలో వారు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు,గత సమావేశంలో పారిశుధ్య నిర్వహణలో భాగంగాచెత్తను తొలగించేందుకు అద్దె ప్రాతిపదికన ట్రాక్టర్ను ఏర్పాటు చేసేందుకు ఎజెండాలో ఈ అంశాన్ని ప్రవేశపెట్టారు గత సమావేశంలోనే ఇంత ఖర్చుతో నిర్వహణ చేయడం సరికాదని ప్రజాధనం దుర్వినియోగం చేయవద్దని సభ్యులు అందరూ తిరస్కరించారు, మరలా ఈ అత్యవసర సమావేశంలో ఎందుకు ఈ అంశాన్ని ఎజెండాలో పొందుపరిచారని సభ్యులు అందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు పారిశుధ్య నిర్వహణకు కొత్త వాహనాలను కొనాలని గతంలో కూడా సమావేశంలో పలుమార్లు చర్చించడం జరిగిందని వాహనాలు కొనుగోలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో కౌన్సిలర్స్ సభ్యులు చర్చకు తీసుకువచ్చారు ఈ సమావేశంలో రెండవ అంశాన్ని సభ్యులు అందరూ ఏకగ్రీవంగా తిరస్కరించారు,ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ నిధులు 14 18 9 వార్డులకు కూడా కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు ఈ సమావేశంలో కౌన్సిలర్స్ గంటా సంతోష్ కుమార్ కడగల వెంకటరమణ తూముల లక్ష్మణరావు గంగు నాయుడు కాంతారావు భానుబాబు అయ్యప్ప శంకర్ రాంబాబు కోఆప్షన్ సభ్యులు విజయకుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర- జికే వీధి:ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మొన్న జరిగిన కల్తీ ఆహారం వలన అవస్థకు గురైన స్కూల్ పిల్లలను పరామర్శించదానికి అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు, మాజీ ఎంపీపీ వంతల బాబూరావు పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు, వార్డెన్,ఉపాధ్యాయుల బృందాన్ని కలసి పిల్లలకి ఏం జరిగిందని అడిగి తెలుసుకోవడం జరిగింది. మధ్యాహ్నం భోజనంతో పెరుగు పెట్టాలి కానీ ఆ పెరుగును సాయంత్రం బోజనముతో మజ్జిగా కలిపి పెట్టడం వలన ఆహార కల్తీ జరిగి ఉంటాదని వారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రనికి వెళ్లి డాక్టర్ ని మర్యాదపూర్వకంగా కలసి,పిల్లల ఆరోగ్యం పరిశీలించి పరామర్శించారు. ఈ మన్య ప్రాంతమైన జర్రేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న డా:మాజిద్ అందిస్తున్న సేవలను గుర్తించి స్థానిక ప్రజలు అంత మెరుగైన వైద్యం కోసం చింతపల్లి హాస్పిటల్ కి వెళ్లాల్సిన అవసరం లేదని ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు దీనికి కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొట్టడం బాలరాజు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనేక కళలకు మూలం తోలుబొమ్మలాట

ప్రస్తుత సమాజానికి కళలను పరిచయం చేయాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు

డాక్టర్ విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి:అనేక కళలకు మూలమైన తోలుబొమ్మలాట కళను ప్రస్తుత సమాజానికి పరిచయం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. స్థానిక కళాశాలలో శనివారం తోలుబొమ్మలాట శిక్షణ మరియు తయారీలో సర్టిఫికెట్ కోర్సును ఆమె ప్రారంభించారు. అనంతపురం జిల్లా ధర్మవరానికి చెందిన ప్రముఖ తోలుబొమ్మలాట నిర్వాహకులు కే రామాంజనేయులు (శ్రీ మారుతి తోలుబొమ్మల బృందం)చే ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరుగున పడిపోతున్న అనేక కళలకు మూలమైన తోలుబొమ్మలాట కళను ప్రస్తుత సమాజానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం ఐ రవీంద్ర నాయక్, టీ జగత్ రాయి, ఈశ్వరరావు, పూర్ణరావు, శ్రీనివాసరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రలతో వ్యాధులు దూరం

విశాలాంధ్ర- జి.మాడుగుల: పరిశుభ్రత్తాలతో ఆరోగ్యంగా జీవించవచ్చునని ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజు అన్నారు. స్థానిక గాంధీనగర్ పాఠశాలలో శనివారం స్వర్ణంధ్ర- స్వచ్చంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత్తాలు పాటించాలని సూచించారు. పరిసరాలు సరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. పరిశుభ్రత్తలు, సంపూర్ణ ఆరోగ్యంగా జీవించడంపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిముదు రాంబాబు, సీడీపీవో బాలమణిదేవి, ఏటీడబ్ల్యూవో వి.నాగశిరిషా, ఆర్‌డబ్ల్యూఎస్ మండల అధికారి విజయ్‌కుమార్, పాఠశాల హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.